తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
23 మార్చి 2025
పేజీలు : 08

# వాల్టా చట్టం బోర్‌వెల్స్ చుట్టమా!

- **ఏజెన్సీ పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడి....**
- **చట్టాన్ని ఉల్లంఘిస్తే బోర్ బండ్లు సీజ్: కొత్తగూడ ఫారెస్ట్ రేంజి అధికారి వజహత్**



**కొత్తగూడ మార్చి 22 (జనంసాక్షి) :** ఏజెన్సీ మండలంలో ఇష్టారాజ్యంగా ప్రజలను దోచుకుంటున్న బోర్ వెల్స్.... వాల్టా చట్టం నీరు కారుస్తూ 1/70 చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజల చెమట దోచుకుంటున్న వైనం....వాల్టా చట్టం అంటే వాటర్(నీరు), ల్యాండ్(భూమి) అండ్ ట్రీస్(చెట్లు) యాక్ట్. నీటి వనరులను సంరక్షించి, భూగర్భ వనరుల దోపిడీని నియంత్రించేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని రూపొందించింది. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఈ చట్టాన్ని అనుసరిస్తున్నారు. అప్పుడు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఎన్నడున్న ఎడారి ప్రాంతంగా మారుతున్న ఉద్దేశంతో వాల్టా చట్టని రూపొందించి నీటి వనరులను నిల్వ చేయడం ద్వారా అడవి ప్రాంతం పచ్చగా ఉండి వర్షాలు కురిసి అడవికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా రైతులకు మేలు జరిగే ఉద్దేశంతో ఈ చట్టాన్ని రూపొందించారు. విచ్చలవిడిగా బోర్లు వేయడం ద్వారా భూగర్భ జలాలు ప్రతి సంవత్సరం సుమారుగా 50 నుంచి 100 అడుగుల లోతులోకి వెళ్తుందన్న అంచనాతో పకడ్బందీగా అమలు చేయడం జరిగింది. బోర్లు వేయాలంటే సంబంధిత ఇరిగేషన్, జియాలజీ ఫారెస్ట్ సంబంధిత అధికారులతో పొందుపరిచిన పత్రాలు సమర్పించి అనుమతులు తీసుకొని మిగతా 2లో..



# మీ రక్షణ భద్రత.. మా బాధ్యత..

- **ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి**

**ములుగు బ్యూరో,మార్చి22(జనం సాక్షి):** శనివారం రోజున అనగా 22 మార్చి 2025 రోజున ములుగు జిల్లా వాజేడు మండలం లోని కోయ వీరాపురం గ్రామాన్ని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం ములుగు జిల్లా పోలీసులు ఎల్లవేళలా పాటుపడుతూ ఉంటారని, అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమతో పంచుకోవచ్చని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అదేవిధంగా మావోయిస్టులకు ఎవరు కూడా ఆశ్రయం కల్పించవద్దని,వారి చేసే సంఘ విద్రోహ చర్యలలో పాలుపంచుకోవద్దని ప్రజలకు సూచించారు. అలా చేయడంవల్ల వారితోపాటు జైలు పాలు కావాల్సివస్తుందని,చట్ట ప్రకారం శిక్ష అనుభవించవలసి వస్తుందని, దానివల్ల మీ కుటుంబాలు ఇబ్బందులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు,మావోయిస్టులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. అదే విధంగా యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాలలో ఎలాంటి మిగతా 2లో..



# పోలీసు విధులను కర్తవ్యంగా భావించాలి

- **ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** పోలీసు విధులను ప్రతీ ఒక్క పోలీసు తమ కర్తవ్యంగా భావించి విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ పోలీసులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న దాభాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు పోలీసుల దృష్టికి సమాచారం వినిపిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఆయన ఇచ్చోడ, నేరడిగుండా, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను సందర్శించారు. మొదటగా సిబ్బంది ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల పై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ, రోడ్డు ఇంజనీరింగ్ తప్పిదం ఉన్న ప్రదేశాలలో మిగతా 2లో..

# సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు అంచనా ప్రతిపాదనలు

- **భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి , మార్చి 22 ( జనం సాక్షి ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాలలో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేయు అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారు సూచించారు. స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లుగా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశ మార్గాలు, రోడ్లు మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బందిని ఏర్పాటుతో పాటు పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రచారానికి తయారు గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టం బోర్‌వెల్స్ చుట్టమా!

బోర్లు వేసుకోవాలని ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం....

**ఏజెన్సీలో దోపిడికి అడ్డుకట్ట వేస్తారా....!**

ఫారెస్ట్ పరంగా అన్ని శాఖల పరంగా అనుమతులు ఇచ్చినప్పటికీ అదనంగా వసూలు చేస్తూ బోర్ బండ్లు యదేచ్చగా రైతులకు కష్టాన్ని దోచుకుంటున్నారు. మైదాన ప్రాంతంలో ఉన్న ధరల కంటే అదనంగా 30% దోచుకుంటున్న అడగలేని పరిస్థితి నెలకొంది.దోపిడికి గురవుతున్నాం...అయినా తప్పట్లేదు రైతులు వాపోతున్నారు.అనుమతి ఒకటి అక్రమంగా పదుల సంఖ్యలో బోర్లు వేస్తున్న వైనం...రాత్రికి రాత్రి అక్రమ బోర్లు వేస్తూ భూగర్భ జలాలను నాశనం చేస్తున్నారు.గంటల వ్యవధిలోనే వందల ఫీట్ల లోతు భూమిని గుల్లగా మారుస్తున్న బోరుబండ్లపై చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ కమిషన్ ఎండలు ఎక్కువగా ఉన్నాయని రైతులు బోర్లు వేసి నష్టపోవద్దని తెలిపిన ఏజెన్సీ లో స్థిర నివాసం ఏర్పరచుకొని ఊరూరు తిరుగుతూ ఉద్దెర వేస్తామంటూ రైతులను ప్రలోభేట్టి రైతులను నిండా ముంచుతున్నారు.

**అక్రమంగా బోర్లు వేస్తే బోర్ వెల్స్ సీజ్ చేస్తాం:కొత్తగూడ ఫారెస్ట్ రేంజ్ అధికారి వజహత్**



రైతులు దళారులను నమ్మి మోసపోద్దని రైతులకు ఉన్నటువంటి హక్కు పత్రాలతో బోర్ కావాలంటే నేరుగా సంప్రదించి అనుమతులు పొందాలని అన్నారు. ఫారెస్ట్ పేరుతో రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకు ని రైతులపై దౌర్జన్యం గా దోపిడీ చేస్తే సహించేది లేదు. అనుమతి లేకుండా అక్రమంగా బోర్లు వేసే వాహనాలను జప్తు చేసి ప్రభుత్వానికి అప్పగిస్తాం.. రైతులు నేరుగా వచ్చి సంప్రదించాలని ఫారెస్ట్ రేంజ్ అధికారి అన్నారు.రాత్రులు సైతం నిఘా పెంచామని తెలిపారు.



## బిసి బిల్లు దేశానికే మార్గదర్శకం

- **బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**

**నెరడిగొండ మార్చి21(జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రక నిర్ణయమని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లుకు 42% రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తూ రాజీవ్ యువ వికాసం నిరుద్యోగ పథకంలో భాగంగా మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



**బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మన్నెగూడెం గ్రామంలో శనివారం ఏఈఓ రాంచందర్ రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహనా కల్పించారు. రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడానికి ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకి డ్రిప్పు మరియు మొక్కకి కూడా సబ్సిడీ ఇస్తున్నారని రైతులకు వివరించారు. ఆయిల్ పామ్ సాగు చేస్తే కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. యాసంగిలో వరికి బదులుగా పప్పు దినుసులు అనగా పెసర, మినుము, శనగ వంటి పంటలు సాగు చేసుకోవడం వల్ల పంట కాలం తక్కువ ఉంటుంది కాబట్టి మనకి నీటి ఎద్దడి అనేది రాకుండా ఉంటుందని వివరించారు. యాసంగిలో వరి పంటకు బదులుగా కూరగాయల సాగు గాని, పప్పు దినుసులు కానీ సాగు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.

## పర్వతగిరి రిజర్వాయర్ పనులపై విజిలెన్స్ విచారణను వేగవంతం చేయండి

- **అసెంబ్లీలో చర్చించిన వర్ధన్నపేట కేఆర్ నాగరాజు**



**పర్వతగిరి, మార్చి22 (జనం సాక్షి) :** పర్వతగిరి రిజర్వాయర్ పనులపై విజిలెన్స్ విచారణను వేగవంతం చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు.శనివారం అసెంబ్లీలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పర్వతగిరి మండల కేంద్రంలో పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేశారని,రిజర్వాయర్ నిర్మాణంలో అవకతవకలకు పాల్పడి నాసిరకం పనులు చేసి 80 లక్షల రూపాయల బిల్లులు తీసుకున్నారని ఈ విషయం పట్ల గతంలోనే విజిలెన్స్ కు ఫిర్యాదు చేశామన్నారు. అది ఇంకా విచారణలో ఉందన్నారు. పర్వతగిరి రిజర్వాయర్ కింద ఆయకట్టు సుమారు 2500 నుంచి 3000 ఎకరాలు వరి పంట సాగులో ఉంది.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దీన్ని గుర్తించలేకపోగా భూమి అంతా అన్యాక్రాంతం అయ్యిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో చేసిన పాపాలను మోస్తూ వస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సరిచేసే పనిలో ఉందన్నారు.దయచేసి అధ్యక్ష మీ ద్వారా మంత్రి దృష్టికి తీసుకువెళ్తున్న వారు త్వరలోనే దీని పైన స్పందించి దర్యాప్తు ముమ్మరం చేయించి రైతులకు న్యాయం చేసి రిజర్వాయర్ ఆయకట్టును కాపాడాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు స్పీకర్ ను కోరారు.

## కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- **బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్**



**నేరడిగొండ, మార్చి21 (జనంసాక్షి) :** రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు.శనివారం మండలం లోని కొర్టికల్ (బి) కొర్టికల్ (కె) లింగట్ల గ్రామ పంచాయతీ పరిదీ లో ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధుల నుంచి రూ.20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు,డ్రైనేజీల పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఆయనకు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గానికి 12 కోట్ల రూపాయలతో నిధులు తెచ్చామని,బోథ్ నియోజకవర్గంలో ప్రతి గూడెంలో రోడ్లు వేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు.మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోథ్ మార్కెట్ వైస్ ఛైర్మన్ ఆడే వసంత్ రావు సినియారు నాయకులు ఏలేటి రాజురెడ్డి బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ్ సింగ్ బోథ్ నియోజకవర్గ యువజన అధ్యక్షులు బద్దం పోతారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కైలాష్ కెవల్ సింగ్ కర్తర్ సింగ్ ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులో జాతీయ సేవభావాలు కలిగి ఉండాలి: బలరాం జాదవ్




**నేరడిగొండ, మార్చి21 (జనంసాక్షి):** ప్రతి శిశు మందిరములో చదువుకుంటున్న విద్యార్థులో జాతీయ సేవభావాలు కలిగి ఉంటారని రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ అన్నారు. శనివారం రోజున ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం 44వ వార్షికోత్సవంలో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారం,దేశ భక్తి,హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశుమందిరాలని, ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశుమందిరాలు జ్ఞానగ్రంథాలని, ఎందరోమంది మహానీయులను తీర్చిదిద్దాయని, వాటిని కాపాడే భాధ్యత అందరికి ఉందని అన్నారు.

## మీ రక్షణ భద్రత.. మా బాధ్యత..

సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్‌కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని, ప్రభుత్వం తరఫున రోడ్డు మంజూరు చేపించగలరని జిల్లా ఎస్పీ ని అభ్యర్థించారు.అలాగే తమ గ్రామం పరిధిలో సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు చేయాలని,మావోయిస్టుల రాకపోకలను అరికట్టాలని,తమకు రక్షణ కల్పించాలని అభ్యర్థించారు.ప్రజల అభ్యర్థణలకు స్పందించిన జిల్లా ఎస్పీ రోడ్డు నిర్మాణ విషయమై త్వరలోనే కోయవీరపురం గ్రామానికి కొత్త రోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే సిఆర్పిఎఫ్ క్యాంపు ఏర్పాటు గురించి పరిశీలిస్తామని వీలైనంత తక్కువ సమయంలో క్యాంపు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ,సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ అనీష్,వెంకటాపురం సిఐ కుమార్,ఎస్ఐ లు రాజ్ కుమార్,తిరుపతి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు విధులను కర్తవ్యంగా భావించాలి

సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని ఆవలంబిస్తూ ప్రమదాలను అరికట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలను, గంజాయి పండించడం సేవించడం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తదితకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ముందస్తు మీటింగ్లు నిర్వహిస్తూ పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ముఖ్యంగా రహదారి వెంట ఉన్న దాబాలలో ఎలాంటి ప్రస్తుత సమాజంలో ఉన్న సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, యువతకు చదువుతూ ఉన్న లబ్ధిపై అవగాహన కల్పించే చైతన్యపరచాలని సూచించారు. స్టేషన్ల పరిధిలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండింగులు లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రతలతో జాగ్రత్తలు పాటించాలి

- **ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఉప వైద్యాధికారి**

**మంగపేట మార్చి 22(జనంసాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా ఎండ తీవ్రతలు రోజు రోజుకు అధికమవుతున్నాయని ఉదయం వేళల్లోనే పనులను పూర్తి చేసుకొని అత్యవసరమైతేనే తప్ప బయటకు రాకూడదని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్ తెలిపారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిశీలనల్లో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రణధీర్ లు మంగపేట, బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు డాక్టర్ విపిన్ కుమార్ మాట్లాడుతూ ఎండాకాలం సమీపించిన నాటి నుండి ఎండలు తీవ్రస్థాయికి చేరుతున్నాయని ప్రజలు వడదెబ్బ భారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ రణధీర్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చందా మనోజ్ కుమార్, బ్రాహ్మణపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కారం నిఖిల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# 20 కేజీల పత్తి విత్తనాలు స్వాధీనం



భీమిని మార్చి 22 (జనంసాక్షి) : భీమినీ మండలంలోని వడాల గ్రామంలో శనివారం ఎస్సై విజయ్ కుమార్ 50 వేల రూపాయల విలువ గల 20 కేజీల నకిలీ పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకొని జాడిపిరయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి వ్యవసాయం అనే వ్యక్తి ఇంట్లో సోదా చేయగా 20 కేజీలనిషేదిత పత్తి విత్తనాలు దొరికాయి నకిలీ పత్తి విత్తనాలను స్వాదీనం చేసుకొని పీరయ్యా ను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఎస్ ఐ తెలిపారు అనంతరం ఎస్ ఐ మాట్లాడుతూ వడలలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు అందిన సమాచారం మేరకు వెళ్లి అతని ఇంట్లో సోద చేయగా విత్తనాలు లభ్యమయ్యాయని ఈ విత్తనాలు ఆంధ్రకు చెందిన పుల్లయ్య అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసినట్లు తేలిపాడని పుల్లయ్య కోసం వెతుకుతున్నామని నకిలీ బీటి పత్తి విత్తనాలు అమ్ముతున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతున్నామని విత్తనాలు అమ్మే వ్యక్తులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి లేదని నకిలీ విత్తనాలు రైతులకు అంతగడుతూ నిలువునా ముంచుతున్నారని రైతులు ఈ విత్తనాలను విత్తుకోవడం వల్ల శ్రమ తగ్గుతుందని కొనుగోలు చేస్తున్నారు చివరికి మొలకెత్తక దిగుబడి రాక రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ నకిలీ పత్తీవిత్తనాలను పూర్తి స్థాయిలో అమ్మకాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని మండలం లోని ఏ గ్రామం లో నైనా విత్తనాలు ఉన్నట్లు సమాచారం ఇవ్వాలని వారి పేర్లను గోప్యం గా ఉంచుతామని అన్నారు. ఈ విత్తనాలను విత్తుకొని రైతులు మోసపోవద్దని నకిలీ విత్తనాల పై అవగాహన కూడా కల్పిస్తున్నామని రైతులు ఇకనైనా ప్రభుత్వం విత్తనడుకానాల ద్వారా అందించే పత్తీవిత్తనాలనే విత్తుకోవాలని నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని అన్నారు ఈ దందా చేస్తున్న కొంతమంది వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెట్టమని దొరికితే ఎంతటి వారైనా కఠిన శిక్ష తప్పదని హెచ్చరిస్తున్నమని నకిలీ విత్తన దందా మానుకోవాలని అన్నారు పట్టు బడ్డ పత్తివిత్తనాలను వ్యవసాయ విస్తరణాదికారి వినోద్ తో కలిసి పంచనామా చేయడం జరిగిందని తెలిపారు

## పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి): బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరు బస్టాండ్ వద్ద శనివారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పెద్దనపల్లి, రైల్వే స్టేషన్ వాస్తవ్యులు పొట్ట నాగమణి – శేఖర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా 322 వ సారి అన్నదానం నిర్వహించినట్లు జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు పొట్ట నాగమణి – శేఖర్ దంపతులు, కుటుంబ సభ్యులు జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి

దస్తురాబాద్, మార్చి 22 (జనంసాక్షి): మండల కేంద్రంలోని అకొండపేట గ్రామ శివారులో గల చెరువు వద్ద శనివారం సాయంత్రం ఊర కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి చెందిదని ఎఫ్బిఓ రవి తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది పశు వైద్య అధికారులకు సమాచారం అందించామని తెలిపారు. సమయానికి పశు వైద్యధికారి సంధ్య అందుబాటులో ఉండడంతో అక్కడే పంచనామా నిర్వహించి దహనం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో పశు వైద్య అసిస్టెంట్ దేవిదాస్, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులకు అండగా ఉంటాం : బిజెపి

చింతలమానపల్లి మార్చి 22 (జనం సాక్షి) : మండల కేంద్రంలోని వివిధ గ్రామాల పోడు సమస్యల పై స్పందించిన బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మండల కేంద్రంలో శనివారం రోజున నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు రైతులపై అగైత్యాలను ఆపాలని అన్నారు. గూడెం కేతిని అంబగట్ట కోర్షిని వివిధ గ్రామాలలో రెండు దశాబ్దాలుగా వ్యవసాయం చేసుకుంటున్న భూములను సైతం వచ్చి ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం విడ్డూరమని అన్నారు. ఇకనైనా ఫారెస్ట్ అధికారులు స్పందించి వ్యవసాయ భూముల జోలికి వెళ్లకపోతే మంచిదని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు డోకే రామన్న వెలుముల మల్లయ్య జగదీష్ తివారి కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్ బండి రాజేందర్ గౌడ్ వివిధ నాయకులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో గెట్ టుగెదర్

- విద్యార్థుల ఆటపాటలతో అంబరాన్నంటిన సంబరాలు




బెల్లంపల్లి, మార్చి 22 (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం గెట్ టుగెదర్ కార్యక్రమ సంబరం అంబరాన్నంటింది. విద్యార్థుల ఆటపాటలతో అధ్యాపకుల స్ఫూర్తి మాటలతో ఆకట్టుకుంది. విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం కోసం కళాశాల మైదానంలో షామియానా, సౌండ్ సిస్టం ఏర్పాటుచేసి గెట్ టుగెదర్ ను ఘనంగా నిర్వహించారు. ఇటీవల కళాశాల నుంచి అవార్డు అందుకున్న గజెల్లి మోహన్, తెలుగు సదస్సులో పాల్గొన్న టి రేణుబాబు గౌడ్ లను ప్రిన్సిపాల్ సత్కరించారు.

### ధ్రువీకరణ పత్రాలు అందజేత

నెహ్రూ యువ కేంద్రం–మానవ వనరుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రగతి యూత్ అసోసియేషన్ సమన్వయంతో క్లస్టర్ లెవెల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ లో గెలుపొందిన బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఆ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, ప్రతినిధి సంజీవ్ మరియు ప్రిన్సిపల్ శంకర్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు మరియు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

- భూ సెటిల్మెంట్లు, పంచాయితీలు చేయవద్దని సూచన



రామకృష్ణాపూర్, మార్చి 22 (జనంసాక్షి): మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ అందరూ సత్ప్రవర్త కలిగి ఉండాలని, ఎవరు కూడా లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని హెచ్చరించారు. ఎటువంటి భూసెటిల్మెంట్లు, పంచాయతీలు చేయకూడదని సూచించారు. ముందు ముందు ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దని, ఇన్వాల్వ్ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారితో షేర్ చేసుకోవాలని, ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దన్నారు. సత్ప్రవర్తన కలిగిన వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని, ఎవరైతే సత్ప్రవర్తన తోటి ఉంటారో వారి పేర్లు రౌడీ షీట్ల నుండి తొలగించబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ తోపాటు పట్టణ ఎస్సై జి. రాజశేఖర్ ఉన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల తనిఖీ

- జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలి
- మందమర్రి సీ.ఐ.శశిధర్ రెడ్డి



రామకృష్ణాపూర్, మార్చి 22 (జనంసాక్షి): పట్టణంలోని బి.ఎల్ .అల్ఫోన్స కాన్వెంట్ హై స్కూల్, తవక్కల్ హై స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్సై జి.రాజశేఖర్ లు పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉన్నందున, గుంపులు గుంపులుగా ఎవరు ఉండరాదని సూచించారు. పట్టణంలోని జిరాక్స్ సెంటర్లు పరీక్ష సమయంలో మూసి ఉంచాలని కోరారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు
- బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



కడెం, మార్చి 22(జనం సాక్షి) : బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో కడం మండల బీఆర్ఎస్ నాయకులను శనివారం రోజున వారి వారి ఇండ్ల వద్ద పోలీసులు అదుపులోకి తీసుకుని కడెం పోలీస్ స్టేషన్ కీ తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వీ నాయకులు మండల యూత్ అధ్యక్షులు కమ్మల స్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనా పేరిట చేస్తున్న నియంత పాలనపై ఉదయించే సూర్యుడిలా ఉద్యమిస్తూనే ఉంటామని ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో బి ఆర్ స్ పార్టీ కడం మండల యూత్ అధ్యక్షులు కమ్మల స్వామి తో పాటు మండల నాయకులు కల్వకుంట్ల నరేష్, పందిరి సుధన్, ఇందూరి నరేందర్ నాయకులు తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం



బెల్లంపల్లి, మార్చి 22, (జనంసాక్షి) : బెల్లంపల్లి నియోజక వర్గం నెన్నెల మండలం కొత్తూరు, చిన్న వెంకటాపూర్ గ్రామాల బస్ స్టాప్ వద్ద శనివారం కొత్తూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ జలీల్ తల్లిదండ్రులు మహ్మద్ మున్నమ్మ – రహీం జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలోద్దీన్ ప్రారంభించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ వేసవి కాలంలో బాటసారుల దప్పిక తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అన్నారు. వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం శుభపరిమాణం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం సీఐ అఫ్జలోద్దీన్, నెన్నెల ఎస్సై కే ప్రసాద్ ను జలీల్ శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తలండి పోషమల్లు, గంగారాం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్, శ్రీరాముల దేవేందర్, బోయిని పోశం, గుడికందుల రగన్నయ్య, ఇస్లావత్ మంజి నాయక్, దుట రాజలింగు, బోయిని రాజశేఖర్, జలంపల్లి భీష్మయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

● **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి) :** జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గర్మిళ్ళ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్యతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరీక్షల నిర్వహణ కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల రెండవ రోజు 9 వేల 185 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 3 మంది హాజరు కావలసి ఉండగా ఒక్కరు హాజరయ్యారని, మొత్తంగా 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు. పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రశ్నాపత్రాల స్టోరేజ్ పాయింట్‌ను సందర్శించి ప్రశ్నాపత్రాల పంపిణీ విధానాన్ని పరిశీలించిన అనంతరం మంచిర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, హాజీపూర్ లో 1, లక్షెట్టిపేటలో 2, దండేపల్లిలో 2, జన్నారంలో 1 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. జిల్లా విద్యాధికారి మంచిర్యాలలో 5, నస్పూర్‌లోని 1 పరీక్షా కేంద్రాలను, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ 1 పరీక్షా కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహేష్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**భూపాలపల్లి, మార్చి 22 (జనం సాక్షి):** భూపాలపల్లి నియోజక వర్గం టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్(వీ) గ్రామానికి చెందిన నాంపల్లి మహేష్ కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి, హైదరాబాద్ పంజాగుట్ట లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విషయం తెలుసుకుని శనివారం ఆసుపత్రికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహేష్‌కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అక్కడున్న డాక్టర్లకు సూచించారు. ఎమ్మెల్యే వెంట టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాంపల్లి వీరేశం, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్ ఉన్నారు.

## తాడి చెట్టు నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

● **ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకోలు**



**చిట్యాల మార్చి 22 (జనంసాక్షి) :** మండలంలోని చల్లగరిగ గ్రామంలో తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాలకుర్తి తిరుపతి (48) రోజువారి విధుల్లో భాగంగా ఈనెల 17 సాయంత్రం తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారి కింద పడిపోయాడు. దీంతో కాలు విరిగింది. వెంటనే కుటుంబ సభ్యులు పరకాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. వైద్యులు పరీక్ష చేసి కాలు విరిగిందని నిర్ధారణ చేసి చికిత్స చేయించారు .కుటుంబ పెద్ద తిరుపతి కాలు విరగడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. తిరుపతికి భార్య తల్లి ఉంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ కులస్తులు కోరుతున్నారు.

## భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాలను సంరక్షించాలి

**అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని పాఠశాలల్లో అవగాహన కల్పించారు. పలుచోట్ల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు వివరించారు.**

**-జనంసాక్షి విలేకరులు**



వరంగల్ జిల్లా తిమ్మంపేట, తొగర్రాయి స్కూల్‌లో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


ములుగు జిల్లా వెంకటాపూర్‌లో అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ గిరిబాబు


స్టేషన్ ఘన్‌పూర్ మండలం లింగంపల్లి స్కూల్‌లో నీటి అవసరాలపై మాట్లాడుతున్న హెచ్‌ఎం టి.శంకరయ్య



తొర్రూర్ పట్టణంలోని నలంద స్కూల్‌లో నీటి వాడటంలో జాగ్రత్తలను వివరిస్తున్న దారం కుమారస్వామి


మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో భూగర్భ జలాలపై నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## ధర్నాను జయప్రదం చేయండి

● **సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి**



బచ్చన్నపేట మార్చి 22 ( జనం సాక్షి): ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఈనెల 27న తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనక రెడ్డి అన్నారు. మినాలాపురం ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బృందాలు సర్వేలు నిర్వహించి అన్ని ప్రజా సమస్యలపై ఈనెల 27న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్. మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్. మండల కమిటీ సభ్యులు బైరగోని బలరాములు. తాడెం రాములు.అన్న బోయిన రాజు. మన్నె లక్ష్మి. కల్పన.గోల్కొండ ఈదమ్మ.ఇంజ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## భగత్ సింగ్ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయండి



**నర్సంపేట మార్చి 22 ( జనం సాక్షి) :** బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతి రేకంగా పోరాడి ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ ల 94వ వర్ధంతి వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం నర్సంపేట పట్టణంలో ని న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. పిడిఎస్‌యు, పివైఎల్ సంఘాల రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 23వ తేదీ నుండి 30వ తేదీ వరకు 94 వ వర్ధంతి వారోత్సవాలను జరపాలని పిలుపునిచ్చాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్. లు మాట్లాడుతూ, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత విద్యార్థి నిరుద్యోగులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న దురాహంకారానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు .అలాగే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఎన్ఈపి 20-20 మరియు యుజిసి ముసాయిదాలను రద్దు కోసం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో వైస్ ఛాన్స్ లర్ విద్యార్థి సంఘాలు చేసే ఆందోళన ఇతర కార్యక్రమాలపై నిషేధం ఎత్తివేతకు పోరాడాలని వారు కోరారు.

## నివాళులు

**బచ్చన్నపేట మార్చి 22 ( జనం సాక్షి):** మండలంలోని బండ నాగారం గ్రామంలో శనివారం మాజీ కరోబార్ కాంగ్రెస్ కార్యకర్త కనకయ్య అనారోగ్యంతో మృతిచెందగా నివాళు లర్పించి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కొడవటూర్ దేవస్థాన చైర్మన్ మల్లారెడ్డి. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాకెష్ కృష్ణన్, బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్,మండల ఉపాధ్యక్షులు నీల రమేష్,నాయకులు ఇజ్జగిరి రాములు,చల్ల సురేందర్ రెడ్డి, అఖిల్ మాల, ఇజ్జగిరి కరుణాకర్,తదితరులు పాల్గొన్నారు

## భూమి మాదే,గుడి మాదే, గుడికి వెళ్లే దారి మాదే

● **న్యాయం చేయాలని కోరుతున్న గౌడ కులస్తులు....**



**భీమదేవరపల్లి, మార్చి 22 (జనం సాక్షి) :** మండలంలోని రత్నగిరి గ్రామంలో సర్వే నంబర్ 3 లో 0.08 గుంటల భూమిని 2000 సం.లో గౌడ సంఘం కొనుగోలు చేసింది. 2010 లో గౌడ్ అన్నల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ గుడిని నిర్మించారు. అట్టి భూమిని రంపిస సదాశివరావు అతని కుమారులు ప్రవీణ్, నవీన్, రంపిస రవీందర్రావు, రాజేశ్వరరావు లు దౌర్జన్యంతో భూమి మాదే, గుడి మాదే, మొత్తం మాదేనంటూ దారిలో చెట్లను అడ్డంగా నరికి వేశారు. ఇట్టి భూమి 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసి, 15 సంవత్సరాల క్రితం గుడి నిర్మాణం చేసిన అనంతరం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకోవడం దారుణమని గౌడ సంఘం నాయకులు వాపోతున్నారు. ఈ మొత్తం భూమి గౌడ సంఘానికి చెందినదని, మండల తాసిల్దార్, ఎస్సై, గ్రామ స్పెషల్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శులకు వివరిస్తూ గౌడ సంఘానికి న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు.

## రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

● **ములకనూరు ఎస్సై సాయిబాబు..**



**భీమదేవరపల్లి, మార్చి 22(జనం సాక్షి) :** రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్ఐ సాయిబాబు అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరులో అంబేద్కర్ కూడలి వద్ద శనివారం ములకనూరు లో జాతీయ ప్రధాన రహదారి చేపట్టిన నాలుగు వరుసల రహదారి పనులతో ప్రయాణికులు ఇబ్బందులు పడుచున్నారని పనులు నడుస్తున్నందున రోడ్డు పనులను పరిశీలించి. రోడ్డు ప్రమాదానికి గుంతలు అని పనులు చేపిస్తున్న సూపర్వైర్లకు ప్రధాన రహదారిపై రోడ్డు గుంతలు ఉన్న కాడ గుంతలను పూడ్చి ప్రమాదాలు అరికట్టేందుకు సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది.మోహన్ బాబు, శోభన్ బాబు,పాష,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే..

- **సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలి**
- **అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ.**



**ములుగు ప్రతినిధి, మార్చి 22(జనంసాక్షి) :** ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలేనని, సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ. అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని బాలసదనం (బాలికలు) లో జిలా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలోని డిఐసి(కమిటీ) తనిఖీలు నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి కె శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిఐసి ఛైర్మన్ హెూదాలో నేతృత్వం వహించిన జిలా అదనపు కలెక్టర్ మహేందర్ జీ మరియు తనిఖీ బృందం బాలసదనం (బాలికలు) లో త్రైమాసిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల సంరక్షణ గృహం లోని రికార్డులను పరిశీలించారు. అనంతరం హెూమ్ లో పిల్లలకు అందుతున్న ఆహారం, ఇతర సౌకర్యాలను గురించి పిల్లలతో ముఖాముఖీ జరిపి తెలుసుకున్నారు. అనంతరం హెూమ్ లో ఉన్న సౌకర్యాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఆ తరువాత బాలికల హెూమ్ లో పాటించాల్సిన భద్రతా పరమైన జాగ్రత్తలను గురించి బాలసదానం సూపరింటెండెంట్ కు సూచించారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని మ్యాట్రన్ కి సూచించారు. ప్రభుత్వ గృహాలలో ఉన్నపిల్లలు ప్రభుత్వ బిడ్డలే సిబ్బంది అంకిత భావంతో వారి ఆలనా పాలనా చూడాలని అన్నారు. అనంతరం జిల్లా సంక్షేమాధికారి శిరీష మాట్లాడుతూ జేజే చట్టం లోని నిబంధనల ప్రకారం హెూమ్ ను పటిష్టం గా నిర్వహించాలని సూచించారు. హెూమ్ లోని బాలికలకు మన సంరక్షణ గృహం అంటే స్వంత ఇల్లు అనే భావన కలిగేలా పిల్లతో ప్రేమ ఆప్యాయతతో మెలగాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్, సైకియాట్రిస్ట్ నమ్రత, మెడికల్ ఆఫీసర్, ఎన్జీవో ప్రతినిది నాగరాజు, సీసీఐ సూపరింటెండెంట్ సుమతి, మ్యాట్రన్ అరుణ, పిఓ (ఐసి) కృష్ణవేణి, కౌన్సెలర్ రాణి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, బాలసదనం సిబ్బంది మరియు హెూమ్ లోని చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ ను సద్వినియోగం చేసుకోవాలి..

- **అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్...**

**చెన్నారావుపేట, మార్చి 22(జనం సాక్షి):** నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాస్ ను సద్వినియోగం చేసుకోవాలని అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రూ.6 కోట్లతో రాజీవ్ యువ వికాస్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు రావడం హర్షణీయమన్నారు.ఈ పథకం ద్వారా సుమారు 5 లక్షల మందికి అర్హతను బట్టి రూ. 50 వేల నుండి రూ. 3 లక్షల వరకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ పథకాన్ని మార్చి 17 నుండి ఏప్రిల్ 05 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- **బిసి సంక్షేమ సంఘం జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య**

**మల్హర్, మార్చి 22(జనంసాక్షి) :** వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇళు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జీ విజయగిరి సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరోన సమయంలో మరణించిన కుటుంబాలను ఆదుకోవాలని జర్నలిస్టులందరికి హెల్త్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ శాఖ మంత్రికి పెద్ది సుదర్శన్‌రెడ్డి లేఖ



**నర్సంపేట, మార్చి 22 (జనం సాక్షి) :** వ్యవసాయ రంగానికి ఈ సంవత్సరం 2025 - 26 బడ్జెట్ లో సరైన నిధులు కేటాయించక పోవడంతో. మార్కెటింగ్ మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లేఖ రాసిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం (2025- 26) బడ్జెట్లో వ్యవసాయ రంగానికి మీ ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తిగా నిరాశ జనకంగా ఉన్నవి. ఎన్నికలకు ముందు మీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతులకు ఇచ్చిన హామీలకు, ఈ బడ్జెట్లో మీ ప్రభుత్వం కేటాయించిన నిధులకు ఎలాంటి సమతుల్యత లేదు. వ్యవసాయ అనుబంధ రంగాలను రైతులను, వ్యవసాయ కూలీలను, కౌలు రైతులను, వ్యవసాయ యాంత్రికరణను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టుగా స్పష్టంగా కనబడుతుందన్నారు. 100% రుణమాఫీ చేస్తారని అనుకున్నాం కానీ ఈ బడ్జెట్ ను చూసినట్లయితే రుణమాఫీ కథ ముగిసినట్లుగానే కనబడుతుంది. రెండు లక్షల పైబడిన రైతులు బయట ఫైనాన్స్ లల్లో బంగారాన్ని కుదువబెట్టి,ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి బ్యాంకులో కట్టి రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు వారికి ఈ బడ్జెట్ నిరాశపరిచింది పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది అనేక ఆంక్షలు విధించి వ్యవసాయ కూలీల ఎంపికలో మోసం చేసింది అంతేకాకుండా ఈ సంవత్సరం బడ్జెట్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద వ్యవసాయ కూలీలకు కేటాయింపులు శూన్యమన్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పూర్తిగా అటుకెక్కించినట్టుగా ఈ బడ్జెట్లో కనబడుతుంది వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో యాంత్రికరణ పాత్ర చాలా కీలకమైందని పేర్కొన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధర ఇస్తామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వడ్లకు మాత్రమే బోనస్ కింద డబ్బులు చెల్లించారు అది కూడా పూర్తిస్థాయిలో రైతులకు అందలేదన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పినా కాంగ్రెస్ ప్రభుత్వం నేటి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బాధాకరం. వేలాది ఎకరాలలో ఈరోజు రైతులు ఆయిల్ ఫామ్ ను సాగు చేస్తున్నారు, భవిష్యత్తులో ఈ పంటలను కాపాడుకోవడానికి, సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి ప్రభుత్వం వెంటనే నిధులను కేటాయించాలన్నారు.

## పాత కాంగ్రెస్ క్యాడర్‌ను పట్టించుకోని కడియం

- **సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి**
- **కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కొత్తపెల్లి బిక్షపతి**



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 22 ( జనం సాక్షి ) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వా త పాతకాంగ్రెస్ క్యాలెండర్ ను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు కొత్తపెల్లి బిక్ష పతి, మాజీ ఎంపీటీసీ దయాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు చేపూరి రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఐ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఏడు మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు అధికారంలో లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా నాయక త్వంలో ఎన్నో కష్టానష్టాలకు ఓర్చి బలోపేతానికై కృషి చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైనికుల్లా పని చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సింగపురం ఇందిరా కొద్ది తేడాతో ఓడిపోయినప్పటికీ, ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకోసం పని చేశామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వా త తన కూతురు ఎంపీగా నిలబడితే అందరం కలిసి ఎంపీగా గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. ఇంత కష్టపడ్డా మమ్మల్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించు కున్న పాపాన పోలేదని తెలిపారు. కడియం శ్రీహరి వెంట కాంట్రాక్టర్ లు, భూ కబ్జా చేసిన వారు ఉంటే, సింగపురం ఇందిరా వెంట నిజమైన కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. మేము పదవులు కానీ,కాంట్రాక్టులుకానీ అడగడం లేదని కడియం శ్రీహరి తమను గుర్తిస్తేచాలని అన్నారు. నియోజకవర్గంలో పదిమంది కూడా లేని కాంగ్రెస్ పార్టీని, వేల మందితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని బతికించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిరకు అధిష్టానం సముచిత స్థానం కల్పించేలా కేబినెట్ హెూదా పదవి ఇవ్వాలని కోరారు. లేనియెడల ఢిల్లీ వరకు వెళ్లైన అధిష్టానానికి విన్నవించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దయాకర్, నాయకులు యాదవ రెడ్డి, కండ్ల కోలు బాలరాజు, చేపూరి రాజశేఖర్, రామచంద్రం, నారగోని పద్మ, జీడి కోర్నేల్, మంద ఆరోగ్యం, బత్తిని ఎల్ల గౌడ్, మునిగాల బిక్షపతి, 7 మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అగ్రికల్చర్ విద్యార్థులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను విద్యార్థులకు పరిచయం చేసే లక్ష్యంతో ఆదిలాబాద్ లోని బీఎస్సీ అగ్రికల్చర్ కళాశాల ఆధ్వర్యంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్ కోర్స్ లో భాగంగా పాలీ హౌస్ ఫీల్డ్ విజిట్ కార్యక్రమం చేపట్టారు. మావల సమీపంలోని శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి గార్ల పాలీ హౌస్ ని సందర్శించి అగ్రికల్చర్ విద్యార్థులకు పాలీ హౌస్ టెక్నాలజీ యొక్క ప్రాముఖ్యత, దాని నిర్మాణ విధానం, వాతావరణ నియంత్రణ, పంట సాగు పద్ధతులు, ఈ సాంకేతికత ద్వారా లభించే వాణిజ్య ప్రయోజనాల గురించి సవివరంగా శ్రీకాంత్ రెడ్డి , ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు పలు విషయాలు తెలిపారు. ఈ ఫీల్డ్ విజిట్‌లో భాగంగా, విద్యార్థులు నేరుగా పాలీ హౌస్‌లోకి వెళ్లి అక్కడ సాగు చేస్తున్న పంటలను పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో టీచింగ్ అసోసియేట్స్ డాక్టర్ కె. మౌనిక, డాక్టర్ రాథోడ్ సునీల్ కుమార్, డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, ల్యాబ్ అసిస్టెంట్లు ఎన్. రాజు, ప్రశాంత్ చౌహాన్, సందీప్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ రేంజ్ అధికారి బాలరాజు అరెస్ట్

- **కోర్టు కు తరలింపు**
- **ఏఎస్పీ శివం ఉపాధ్యాయ వెల్లడి**



**ఏటూరునాగారం, మార్చి 22(జనంసాక్షి) :** గతంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిగా కన్నాయిగూడెం, ఏటూరు నాగారం ఇన్చార్జి రేంజ్ అధికారిగా పనిచేసిన బాలరాజు తునికాకు కూలీల బోనస్ డబ్బులు 2 లక్షల 70 వేల రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు స్థానిక ఫారెస్ట్ అధికారులు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టి శనివారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ మాట్లాడుతూ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బాలరాజు ఔట్ సోర్సింగ్ వారి అకౌంట్లో నగదు బోనస్ డబ్బులు పడడంతో ఇట్టి డబ్బులు డ్రా చేయించుకొని తన స్వంతానికి వాడుకొని అక్రమాలకు పాడినట్లు నిర్ధారణ కావడంతో ఫారెస్ట్ రేంజి అధికారి ఫిర్యాదు మేరకు రేంజ్ అధికారి బాలరాజు ను అదుపులోకి తీసుకొని విచారించి కేసు నమోదు చేసి కోర్టు కు తరలించడం జరిగింది. ఎవరైనా అవినీతి అక్రమాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేలేదని వారు ఎంతటి వారైనా చర్యలు తప్పు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల కుక్కల బెడద తీర్చే గన్



**భూపాలపల్లి , మార్చి 22 (జనం సాక్షి):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీస్ స్టేషన్ దగ్గర అందరు గుంపుచేరిఆసక్తిగా చూస్తున్న తరుణంలో అటువైపుగా వెళు న్న సమయంలో సురేఖ అనే మహిళ నూ పలకరించి సమాచారం అడగగా ఇది కోతులను కుక్కలను బెదిరించడానికి మాత్రమే పెద్ద సౌండ్ చేస్తూ ఏలాంటి అపాయం లేకుండా ఉపయోగించే కోతుల గన్ గా పిలవబడే సాధనం, దీనిని ఉపయోగించడం చాలా సులభం దీనిలో గ్యాస్ వెల్డింగ్ కార్బెట్ పౌడర్ గన్ కు ఉన్న రంధ్రంలో కొంత వేసి కొంచెం నార్మల్ వాటర్ వేసి అటు ఇటు ఊపి క్రిందన ఉన్న లైటర్ ను నొక్కగా గనుక ఉన్న మొదటి భాగం నుంచి పెద్ద సౌండ్ తో బయటకు వస్తుంది ఈ సౌండ్ విని చుట్టుప్రక్కల ఉన్న కోతులు కుక్కలు పిచ్చుకలు పందులు దూరంగా వెళ్తాయని చెప్తుంది. దీని ధర 200 రూపాయల చొప్పున అమ్ముతున్నట్టుగా చెప్తుంది. మహారాష్ట్రలోని షిరిడీ నుంచి ఇక్కడికి వచ్చి జీవనం కొనసాగిస్తున్నారు.

# ఎల్ఆర్ఎస్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

## పట్టణ ప్రణాళిక అధికారులతో ఎల్ఆర్ఎస్, నాలాల విస్తరణ, తదితర అంశాలపై సమీక్షించిన మేయర్

**వరంగల్ ఎంజీఎం, మార్చి 22 (జనంసాక్షి):** ప్రభుత్వం కల్పించిన ప్లాట్లు లేఔట్ల క్రమబద్ధీకరణ సువర్ణ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పురోగతి, నాన్ కమర్షియల్ గా అనుమతి పొంది కమర్షియల్ గా వినియోగిస్తున్న భవనాల గుర్తింపు, నాలాల విస్తరణ, ఎన్క్రోచ్మెంట్ల తొలగింపు తదితరాంశాలపై పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్న ప్లాట్ల, నాన్ లే అవుట్ లకు ఈనెల 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25% రాయితీకి అవకాశం కల్పించిందని, అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్లాట్ల కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా ఈ నెల 31 తేదీలోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25% రాయితీ వర్తిస్తుందన్నారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని చేసుకోవాలని ప్రజలను కోరారు. ఎల్లారీస్ కొరకు ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కొరకు సంబంధించి ఏదైనా సలహా కోసం జి డబ్ల్యు ఎం సి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ లలో సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కేవలం ఎనిమిది రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం కల్పించాలని మేయర్ కోరారు. అర్హులైన వారికి ఆర్పీల ద్వారా ప్రతిరోజు ఫోన్ ద్వారా గుర్తు చేస్తూ వారిలో అవగాహన కల్పించి ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసుకునేలా చూడాలన్నారు. క్రమబద్ధీకరించని ప్లాట్లల్లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వబోమని తెలిపారు. జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో లక్ష ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు రాగా 68 వేలు ఆమోదం పొంది, 3 వేల మంది ఫీజు కట్టారని, 1200



మందికి ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్లు ఇవ్వడం జరిగిందన్నారు. బల్దియా వ్యాప్తంగా గృహ వినియోగానికి అనుమతులు పొంది కమర్షియల్ గా వియోగించుకుంటున్న భవనాలను నియమించిన బృందాల ఆధ్వర్యంలో గుర్తించి వాటి పన్నును రివైజ్ చేయాలని, ఖాళీ స్థలాలపై పన్ను విధించాలని, మేయర్ ఈ సందర్భంగా అధికారులను కోరారు. వచ్చే వర్షాకాలంలో నగర ముంపు నివారణ నిమిత్తం చేపట్టే చర్యలలో భాగంగా హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నియమించిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు ఏప్రిల్ 15వ తేదీ నుండి గ్రేటర్ వరంగల్ లోని ప్రధాన నాలాలను విస్తరణ చేయడంతో పాటు నాలాల కిరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని మేయర్ ఆదేశించారు. ఈ సమావేశంలో బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసీపీలు శ్రీనివాస్ రెడ్డి, ఖలీళ్, నశ్రీన్ బానో, ఇంచార్జి ఇర్షాద్, రజిత, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.




## నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణ ద్వారానే మానవజాతి మనుగడ

**వరంగల్ ఎంజీఎం, మార్చి 22(జనంసాక్షి):** 32వ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఏ వి వి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నీటి పొదుపు మరియు వనరుల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వాలంటీలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యకర్తలు విజయరావు, సర్వేశం, రాజు ఎన్ఎస్ఎస్ సీనియర్ వాలంటీర్లు ఫయాజ్, ప్రమోద్, దేవిశ్రీప్రసాద్, వెంకటరమణ, అఖిల్, హరిణి, మన్విత, నవ్య మిన్ను, సిద్ధూ, చిరంజీవి ,సాయి హర్షిత్ ,రాజ్ కుమార్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బైకు ఢీకొని వ్యక్తి మృతి



భీమదేవరపల్లి:మర్చి 22(జనం సాక్షి) : హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం జరిగిన బైక్ యాక్సిడెంట్లో తీవ్రంగా గాయపడిన గబ్బెట లింగయ్య (60) ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. శుక్రవారం బైకుపై వస్తున్న అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి నడుచుకుంటూ వస్తున్న గబ్బెట లింగయ్యను ఢీకొట్టిన ఘటనలో లింగయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు గబ్బేట రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



**పర్వతగిరి మార్చి, 22: (జనం సాక్షి)** : పర్వతగిరి మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి వారికి చెక్కులు అందజేశారు అనంతరం శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ మా నాయకుడు శాసనసభ్యుడు నాగరాజ్ కృషితో మండలంలో ఇప్పటివరకు 174 మంది లబ్దిదారులకు 59 లక్షల రూపాయల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందించామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మా ప్రాంత శాసనసభ్యుడు నిరంతరం పేద బడుగు బాలహీన వర్గాల కోసం కష్టపడుతున్నాడని శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు 20 మందికి ఎల్ఓసి కాపీలు సుమారు 30 లక్షల రూపాయలను పర్వతగిరి మండలానికి అందించినందుకు ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికే పెద్ద పిట వేస్తున్నామని అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ శాఖ అధ్యక్షులు పాషా, చౌటపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, బూత్ కన్వీనర్ గంధం సంపత్, లింగయ్య, రావూరు మోథ్యా తండా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ రవి వాంగోత్ రవి వివిధ గ్రామ శాఖ హెూదాలో ఉన్న నాయకులు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు



## ఈరవెన్నులో సిపిఎం ఇంటింటి ప్రచారం

**పాలకుర్తి, మార్చి 22(జనంసాక్షి)** మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు పేరుతో జాప్యం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు, నిరుపేదలరు నివేశస స్థలాలు ఇవ్వకపోవడంతో ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏదునూరి మదార్, కొంత మహేందర్, నాగరాజు, కొనుక్కటి బుచ్చయ్య, పారిజాత తదితరులు పాల్గొన్నారు,

## బధిరుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**పర్వతగిరి, మార్చి,22 ( జనం సాక్షి ) :** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వరంగల్ అర్బన్ లో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాలలో 2025-26 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జె.లక్ష్మీ నర్సమ్మ ప్రకటన రూపంలో తెలిపారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, ఈనెల 25 నుండి మే 25 వరకు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశం పొందినవారికి 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచితంగా బోధన, హస్టల్ వసతి ఉటుందని తెలిపారు. వికలాంగుల సధరం సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి కార్డు, పుట్టిన తేది సర్టిఫికెట్, కులం, ఆదాయం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 4 పాస్ ఫోటోలు. తెలిపిన సర్టిఫికేట్స్ తప్పకుండా తీసుకొని రావాలని సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు జె.లక్ష్మీ నర్సమ్మ మాట్లాడుతూ మా బదిరుల పాఠశాల గత 38 సంవత్సరాల నుండి దాదాపు 200 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత విద్యాబోధన, వసతి గృహం కల్పిస్తూన్నామని, మా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 100% రిజల్ట్స్ తో ప్రతి సంవత్సరం ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందని తెలిపారు. మిగతా వివరాలకు శ్రీ వేంకటేశ్వర బధిరుల పాఠశాల, మయూరి గార్డెన్ లైన్, ప్రగతి నగర్ కాలనీ ఫేస్-2, పోస్ట్:- ఎన్.ఐ.టి., జిల్లా: హన్మకొండ. సెల్ నెంబర్స్ 9440739423, 8801117608, 8008136309.సంప్రదించాలని పేర్కొన్నారు



## డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం

**ఏటూరునాగారం, మార్చి 22(జనంసాక్షి) :** మండలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు శనివారం ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించారు. రసాయన శాస్త్ర అధ్యాపకురాలు వి సుమలత, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు టి భావన సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మంచినీటి విలువల గురించి,నీటి వనరుల స్థిరమైన నిర్వహణను ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే సుమలత మాట్లాడుతూ, మంచినీటి పరిరక్షణ నీటి యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. అలాగే భావన మాట్లాడుతూ, ప్రపంచ నీటి దినోత్సవం 2025 సంవత్సరం థీమ్ "మంచు పర్వతాల పరిరక్షణ "గురించి భూగర్భ జలాల పరిరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రమేష్, రాజశేఖర్, అభిలాష్, భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓం సార్ ఆసుపత్రిలో నేడు ఉచిత వైద్య పరీక్షలు

**పాలకుర్తి, మార్చి 22 (జనంసాక్షి)** మండల కేంద్రంలో గల ఓం సార్ ఆసుపత్రిలో నేడు ఆదివారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని డాక్టర్ కల్నన్ మాచర్ల బిక్షపతి తెలిపారు. శనివారం ఓం సార్ ఆసుపత్రి వైద్యాధికారి కె అపర్ణతో కలిసి డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ లివర్ ఆరోగ్యం అంచనా వేసేందుకు, కొవ్వు శాతాన్ని నిర్ధారించేందుకు ఫిబ్రో స్కాన్ తో పాటు ఎముకలలోని ఖనిజాల పరిణామాన్ని గుర్తించి అంచనా వేసేందుకు బిఎండి పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ లో గల కార్పోరేట్ ఆసుపత్రిలో నిర్వహించే వైద్య పరీక్షల తరహాలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని వివరించారు. వైద్య పరీక్షల కోసం ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించిన వారు వైద్య పరీక్షల కోసం ఉదయం 8 గంటలకు ఆసుపత్రికి చేరుకోవాలని సూచించారు. ఉచిత వైద్య పరీక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పాత కాంగ్రెస్ క్యాడర్‌ను పట్టించుకోని కడియం

## సింగపురం ఇందిరకు సముచిత స్థానం కల్పించాలి

## కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు కొత్తపెల్లి బిక్షపతి



**స్టేషన్ ఘన్పూర్, మార్చి 22 ( జనం సాక్షి ) :** ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ లోకి వచ్చిన తర్వా త పాతకాంగ్రెస్ క్యాలెండర్ ను పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు కొత్తపెల్లి బిక్ష పతి, మాజీ ఎంపీటీసీ దయాకర్, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు చేపూరి రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఐ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఏడు మండలాల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాలు అధికారంలో లేనప్పటికీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా నాయక త్వంలో ఎన్నో కష్టానష్టాలకు ఓర్చి బలోపేతానికై కృషి చేస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైనికుల్లా పని చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో సింగపురం ఇందిరా కొద్ది తేడాతో ఓడిపోయినప్పటికీ, ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకోసం పని చేశామన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వా త తన కూతురు ఎంపీగా నిలబడితే అందరం కలిసి ఎంపీగా గెలిపించుకోవడం జరిగిందని అన్నారు. ఇంత కష్టపడ్డా మమ్మల్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించు కున్న పాపాన పోలేదని తెలిపారు. కడియం శ్రీహరి వెంట కాంట్రాక్టర్ లు, భూ కబ్జా చేసిన వారు ఉంటే, సింగపురం ఇందిరా వెంట నిజమైన కాంగ్రెస్ నాయకు లు, కార్యకర్తలు ఉన్నారని అన్నారు. మేము పదవులు కానీ,కాంట్రాక్టులుకానీ అడగడం లేదని కడియం శ్రీహరి తమను గుర్తిస్తేచాలని అన్నారు. నియోజకవర్గంలో పదిమంది కూడా లేని కాంగ్రెస్ పార్టీని, వేల మందితో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని బతికిం చిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ ఇన్చార్జ్ సింగపురం ఇందిరకు అధిష్టానం సముచిత స్థానం కల్పించేలా కేబినెట్ హెూదా పదవి ఇవ్వాలని కోరారు. లేనియెడల ఢిల్లీ వరకు వెళ్లైన అధిష్టానానికి విన్నవిం చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దయాకర్, నాయకులు యాదవ రెడ్డి, కండ్ల కోలు బాలరాజు, చేపూరి రాజశేఖర్, రామచంద్రం, నారగోని పద్మ, జీడి కోర్నేల్, మంద ఆరోగ్యం, బత్తిని ఎల్ల గౌడ్, మునిగాల బిక్షపతి, 7 మండలాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ, ఐఎన్టియుసి కార్మిక సంఘాలను కార్మిక వర్గం బహిష్కరించండి




**భూపాలపల్లి, మార్చి 22 (జనం సాక్షి):** బాతల రాజన్న భవన్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ . బడా పెట్టుబడిదారులకు కాంట్రాక్టర్లకు తొత్తులుగా వ్యవహరిస్తూ సింగరేణి మనుగడను ప్రశ్నార్థంగా మారుస్తున్న ఏఐటీయూసీ ఐఎన్టియుసి కార్మిక సంఘాలను బహిష్కరించాలని గట్టయ్య అన్నారు ప్రైవేటీకరణకు మా సంఘాలు వ్యతిరేకిస్తున్నాం అంటూనే మరోవైపు సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి యాజమాన్యం పాల్గొనాలని ఆయా సంఘాల నాయకులు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కీ వినతి పత్రం సమర్పించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు బొగ్గు బ్లాకుల వేలానికి విరుద్ధమని సింగరేణి ఎన్నికలకు ముందు ప్రకటించిన గుర్తింపు ప్రాతినిధ్య నాయకులు నేడు మాట మార్చడంలో మర్మమేమిటి సింగరేణి కంపెనీ రాష్ట్ర ప్రభుత్వం బొగ్గు బ్లాక్ ల వేలంపాటలో పాల్గొంటే గుజరాతీయులైన ప్రైమ్ మినిస్టర్ నరేంద్ర మోడీ పెంచి పోషిస్తున్న బడా పెట్టుబడిదారులైన ఆదాని అంబానీ వివిధ బహుళ జాతి కంపెనీల మీద తట్టుకోగలమా కార్మికులారా ఆలోచించాలి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కార్మిక సంఘాల నాయకులను గనుల పైన నిలదీయాలని సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న కార్మిక సంఘాల ఐక్యవేదికను కార్మిక వర్గం ఆదరించాలని మేము చేయబోయే పోరాటాలలో భాగస్వాములు కావాలని గట్టయ్య కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు టి ఎస్ యు ఎస్ నాయకులు దాసరి జనార్ధన్ , నామాల శ్రీనివాస్ , కాసర్ల ప్రసాద్ , ఈరెడ్డి శ్రీధర్ , రాళ్ల బండి బాబు , జయశంకర్ ఎండి సాజిత్, కే నరసింహారెడ్డి, సుదర్శన్ ,యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

# టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం పైరవీలకు పరిమితమాయే

## పది సంవత్సరాలు ఒక్క స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించలే

## ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



**భూపాలపల్లి , మార్చి 22 (జనం సాక్షి):** గత గుర్తింపు సంఘం గా ఉన్న టీబీజీకేఎస్ కేవలం పైరవీలకు మాత్రమే పరిమితమయ్యారని, కార్మిక సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలో కే టి కే –1 ఇంక్లైన్ లో ఫిట్ కార్యదర్శి ఎ. సదయ్య ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియూసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా టీబీజీకేఎస్ కార్మిక సమస్యలపై ఒక స్ట్రక్చర్ మీటింగ్ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. కేవలం రాజకీయాలతో వారి పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన సింగరేణి సి అండ్ ఎండి ఆధ్వర్యంలో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్ లో పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్, మారుపేరులకు సంబంధించిన విషయాలను స్ట్రక్చర్ మీటింగ్లో చర్చించడం జరిగిందన్నారు.సింగరేణి కి కొత్త గనులకు రాకుంటే మనుగడ ప్రమాదం అని నూతన గనుల సంబంధించిన విషయాలను, కార్మిక సోదరుల చిరకాల కోరిక సొంత ఇల్లు, కార్పొరేట్ హాస్పిటల్స్ సింగరేణి సంస్థ నిర్వహించాలని, డిస్మిస్ కార్మికులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులకు సంబంధించిన 14 డిమాండ్లను సి అండ్ ఎండి ముందు చర్చించి వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి.శ్రీనివాస్,గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, ఎండి ఆసిఫ్ పాష, ఆర్గనైజింగ్ సెక్రటరి లు బి కొమరయ్య,జి. ఐలయ్య, రాజయ్య,వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సంతోష్, నరేష్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఎండి హైమద్ ఖాన్, షిఫ్ట్ ఇన్చార్జులు, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ కమిటీ సభ్యులు, గుడి కమిటీ చైర్మన్ నరసయ్య,క్యాంటీన్ కమిటీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు, కార్మిక సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ సదస్సు



**ములుగు/వెంకటాపూర్, (జనంసాక్షి):** శనివారం రోజున పాలంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాల పిల్లలచే కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు వీరేందర్ పంచాయతీ సెక్రెటరీ రేవతి ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగినది. ర్యాలీ తదనంతరం పాలంపేట గ్రామపంచాయతీ ఆవరణంలో అవగాహన సదస్సు నిర్వహించుకోవడం జరిగినది ఇట్టి సదస్సులో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ సిహెచ్ శ్రీనివాస్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ భవ్య బిఎఎంఎస్ పిడి ఎండి పాలంపేట ఏఎయం ములుగు బి. శిరీష ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వారు మాట్లాడారు. కార్యక్రమంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు సిహెచ్ శ్రీనివాస్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వీరేందర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రాజిరెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ సబ్ సెంటర్ ఏఎన్ఎం సూర్యకాంత,ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శిరీష,డాక్టర్ భవ్య, బిఎఎంఎస్ టెక్నికల్ ఎగ్జిక్యూటివ్ బొడ్డుపల్లి నాగరాజు, ఆపరేటర్ రాజేష్,కరోబార్ రమేష్,మహేష్ ఇదే కమిటీ చైర్మన్ గాలమ్మ పాల్గొన్నారు.

# ఫెస్టిసైడ్ షాపులు అన్ని బిల్ బుక్ మెంటేన్ చేయాలి



**మరిపెడ మార్చి 22 (జనంసాక్షి) :** వచ్చే వానకాలం సీజన్ వరకు అన్ని ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ షాపుల యజమానులు బిల్ బుక్ మేంటేన్ చేయాలని, రైతులకు బిల్ తప్పనిసరిగా ఇవ్వాలని మరిపెడ ఏవో వీరాసింగ్ సూచించారు. శనివారం ఆయన మరిపెడ మండలంలోని గిరిపురం రైతు వేదికలో ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్ దుకాణాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడు దుకాణ దారులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ పాస్ తప్పనిసరిగా తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పంటకు అనుగుణంగా ఫెస్టిపైడ్స్ ఇచ్చి వారికి వాటి గురించి వివరించాలన్నారు. మారుతున్న కాలానికి, భూ స్వరూపానికి అనుగుణంగా పంటలు, వాటికి వాడే ఫెస్టిసైడ్లను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉప్పల కృష్ణ, జనరల్ సెక్రటరీ హరిష్, కోషాధికారి సురేందర్, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు, ఫెర్టిలైజర్ యజమానులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నల్లబెల్లి, మార్చ్ 22 (జనంసాక్షి):** నేడు మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ హరిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# పూర్వ విద్యార్థులచే పాఠశాలకు కార్పెట్ బహూకరణ



**మరిపెడ మార్చి 22 (జనంసాక్షి) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ 1999–2000 సం. పదవతరగతి పూర్వ విద్యార్థులు పాఠశాలకు పదివేల రూపాయల విలువ గల కార్పెట్ ను శనివారం బహుకరించారు. ఇటీవల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకుని ఆ సమ్మేళనంలో తీర్మానించుకున్న మేరకు పూర్వ విద్యార్థులు బయ్య భాస్కర్, ఏలేటి ఉపేందర్, షేక్ అజీజ్ పాషా, సూదగాని రాజేశ్వరి, భవానీ ల బృందం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ గారికి ఈరోజు కార్పెట్ ను అందివ్వడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవులా, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, శౌరి, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, బాబురావు, అనిత, సుధ పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నరేష్ మాదిగ

**మల్హర్, మార్చి 22(జనంసాక్షి) :** సామాజిక ఉద్యమాల సూర్యుడు, ప్రజానాయకుడు, మాదిగల ఆత్మగౌరవానికి మార్గదర్శి అయిన మంద కృష్ణ మాదిగ గారి మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ విజయం సాధ్యమైంది అని ఎమ్మార్పీఎస్ మల్హర్‌రావు మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో ఎస్సి వర్గీకరణ ఫలాలు సాధించుకున్న తరుణంలో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమంలో 30 సంవత్సరాలు రాజీ లేని పోరాటాన్ని ముందుకు నడిపించిన మందకృష్ణకు మాదిగ సమాజం మొత్తం రుణపడి ఉంటుందని మాదిగలకు వెయ్యి తరాల భవిష్యత్తును అందించిన పద్మశ్రీ గ్రహీత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎప్పుడు మాదిగ సమాజం ఉంటుందని తెలిపారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరగాలని పోరాటం చేసిన ఏకైక ఉద్యమ నాయకుడు మంద కృష్ణ మాదిగ మాత్రమే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రదాన కార్యదర్శి తాంద్ర దినేష్ మాదిగ, ఎమ్మెఎస్ఎఫ్ అధ్యక్షులు ఇందారపు సిద్ధు,ఇందారపు శ్యామ్, మోతే దీక్షిత్, కేసారపు అరుణ్, ఇందారపు హేమంత్, కుమారస్వామి,సమ్మయ్య, మారుపాక దేవేందర్, ఇందారపు ఛరణ్,జంగం అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై ఐఎన్టియుసి హర్షం



**భూపాలపల్లి, మార్చి 22 (జనం సాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేటీకే 6 ఇంక్లైన్ నందు ఫిట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల బిల్లు ను ఆమోదించినందుకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు జోగు బుచ్చయ్య , తిరుపతి నాయక్ , యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు చైన్‌స్నాచర్లు.. ఓ దొంగ అరెస్ట్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 22 (జనంసాక్షి):** మూడు వేర్వేరు సంఘటనల్లో గొలుసు దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు చైన్ స్నాచర్లతో పాటు కారులో డబ్బు బ్యాగును చోరీ చేసిన కారు డ్రైవర్‌ను పోలీసుల అరెస్టు చేసినట్లు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శనివారం కేసులకు సంబంధించిన వివరాలు వరంగల్ క్రైమ్ డిసిపి ఏసిపిల తో వివరాలు వెల్లడించారు. . మూడు సంఘటనల్లో పోలీసులు సుమారు 4లక్షల 90వేల రూపాయల విలువగల, 77.750గ్రాముల బంగారంతో పాటు ఎనిమిది లక్షల పది వేల నగదు,ఒక ఆటో, ఒక ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టులకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడించారు. హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు వివరాలు.వరంగల్ కోట చెందిన చాపర్తి రాజేష్ (30) ఇస్త్రీ షాపు నిర్వహిస్తూ దీని ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడం నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో చైన్ స్నాచింగ్ ద్వారా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తారీకున హనుమకొండ రెడ్డి కాలనీలో ఒంటరిగా వెళ్ళుతున్న ఓ మహిళ మెడలో వున్న రెండున్నర తూలాల బంగారు గొలుసును ద్విచక్ర వాహనంపై బలవంతంగా లాక్కోని అక్కడి నుండి తప్పించుకొని పోయాడు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న హన్మకొండ పోలీసులు, సిసిఎస్ పోలీసులతో కలిసి దర్యాప్తు చేసి ప్రస్తుతం పోలీసుల వద్ద వున్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని పోలీసులు ఈ రోజు ఉదయం పెద్దమ్మగడ్డ ప్రాంతంలో అరెస్టు చేసి విచారించగా నిందితుడు గతంలో ఇదే తరహాలో నాలుగు చోరీలకు పాల్పడ్డాడు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు,మట్టెవాడ,ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చోప్పున చైన్ స్నాచింగ్‌కు పాల్పడ్డాడు. నిందితుడి నుండి సిసిఎస్ పోలీసులు సుమారు 4లక్షల 75వేల రూపాయల విలువ గల బంగారం, పది వేల రూపాయల నగదు, ఒక ద్విచక్రవాహనం, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసు సంబంధించి పోలీసులు అరెస్టు చేసిన నిందితులు తాళ్ళపల్లి సంపత్ కుమార్(39), ఐనవోలు, ప్రస్తుతం గోకుల్‌నగర్‌లో నివాసం,హనుమకొండకు చెందినవాడు కాగా మరో నిందితడు చుక్క మురళీ(26),నడికుడ గ్రామం, హన్మకొండకు చెందినవాడిగా పోలీసులు గుర్తించారు. కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టి నేరం జరిగిన ఇరువై నాలుగ గంటలోపే నిందితులను ఈరోజు ఉదయం ఫాతిమా సెంటర్‌లో అరెస్టు చేసి వీరి నుండి రోల్డ్‌గోల్డ్ గోలుసుకున్న సూమారు 15వేల రూపాయల విలువ గల 2.750 గ్రాముల బంగారంతో పాటు ఒక ఆటో, ఒక సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో కారులో జరిగిన చోరీకి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. వ్యాపాస్తులు ఇచ్చిన ఫిర్యాదు అధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన కేయూసి ఇన్స్ స్పెక్టర్ రవికుమార్. టెక్నాలజీని వినియోగించుకోని ఈ రోజు ఉదయం హైదరాబాద్ వనస్థలిపురంలో నిందితుడుని అరెస్టు చేసిన అతని వద్ద వున్న 8లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. మూడు సంఘటనల్లో నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డిసిపి జనార్ధన్, సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,ఏసిపిలు మధుసూదన్,దేవేందర్ రెడ్డి, నందిరాంనాయక్, తిరమల్ ఇన్స్‌స్పెక్టర్లు బాలాజీ,సతీష్, రవికుమార్, సుధాకర్ రెడ్డి ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు సిసిఎస్, టాస్క్‌ఫోర్స్, హన్మకొండ, మట్వాడా,కాజీపేట పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు.



## ఉగాది పురస్కార అవార్డు ప్రధానం

**భూపాలపల్లి , మార్చి 22 (జనం సాక్షి) :** 2025 లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానీకి చెందిన చిన్నారి భోనగిరి నిహీర ప్రముఖ భరతనాట్యం రంగంలో హైదరబాదులోని కెఎండి చారిటబుల్ ట్రస్ట్ ,విశ్వవిఖ్యాత్ ఆర్ట్స్, ఆకాడమీ నిర్విహించిన భరతనాట్యం విభాగంలో ఉగాది పురస్కార ఆవార్డులో జాతీయస్థాయి విశ్వ(బాల) విభూషన్ అవార్డు బోనగరి నిహరకు అందజేసినారు .ఇదే కాకుండా గత సంవత్సర కాలం ప్రదర్శనలు ఇచ్చి మరెన్నో అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, డాక్టరు జ్యోతర్మయి, దైవజ్ఞ వర్మ, సినీ ప్రముఖులు కళాకారులు చేతుల మీదుగా బోనగిరి నిహరికి విశ్వబాల విభూషణ్ అవార్డు అందజేశారు.చిన్నారి తల్లి తండ్రులు బోనగిరి శ్రీకాంత్, రవళి చెల్లెలు నిహస్వి భవిష్యత్తులో మరెన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు గెలుచుకోవాలని కోరారు.ఈ చిన్నారికి భరతనాట్యన్ని అభ్యసించిన మాస్టర్ తూర్పాటి తిరుపతి అలియాస్ నాని మాస్టారు గారిని అమ్మాయి తరుపున , మా తరుపున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలయజేవారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్‌గా యాకయ్య



**పాలకుర్తి, మార్చి 22(జనం సాక్షి )** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగాం జిల్లా కన్వీనర్ గా మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన మొలుగూరి యాకయ్యను శనివారం ఆ ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమిస్తూ నియామకపు పత్రాన్ని అందచేశాడు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాకయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన పోరాటంలో తనతో పాటు అనేక మంది ఉద్యమ కారులను కలుపుకుపోయి ఉద్యమ కారుల హక్కుల కోసం పోరాడుతానన్నారు. తనపై ఉన్న నమ్మకంతో ఫోరం జిల్లా కన్వీనర్ గా నియమించి నందుకు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ నందగిరి రజనీకాంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.



## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ వితరణ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మరిపెడ మార్చి 22 (జనంసాక్షి) :** మరిపెడ మున్సిపాలిటీ సీతారాంపురం కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు బల్లెం రవి ఆధ్వర్యంలో సీతారాంపురం జడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి పరీక్ష సెంటర్ నందు ఈరోజు విద్యార్థుల దాహార్తిని తీర్చుడానికి మజ్జిగ వితరణ చేశారు ముఖ్య అతిథులుగా తహసిల్దార్ సైదులు , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా పిల్లల దాహార్తిని తీర్చుడానికి బల్లెం రవి ముందుకు వచ్చి మజ్జిగ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ జిల్లా మైనార్టీ నాయకులు ఎండి అప్సర్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు, బాషిపంగు రవికాంత్,షేక్ అఫ్జల్, సర్వర్ పాషా, యాకుబ్ పాషా,బోర గంగయ్య,దేవరశెట్టి లక్ష్మీనారాయణ, అనంతగిరి రవి,బంక ప్రమోద్, కోమటి వీరన్న, కోమటి ఉపేందర్, కోమటి నర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## జీవకోటికి ప్రాణాధారం నీరు



**నడికూడ, మార్చి 22 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అచ్చ సుదర్శన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వడుప్సా వరంగల్ జోన్ ఆధ్వర్యంలో ముస్లిం కరస్పాండెంట్లకు ఇఫ్తార్ విందు

**వరంగల్ ఎంజీఎం, మార్చి 22(జనంసాక్షి):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వడుప్సా (ట్రస్మా) వరంగల్ జోన్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని స్పందన హైస్కూల్ లో శనివారం సాయంత్రం ప్రైవేట్ పాఠశాలల ముస్లిం కరస్పాండెంట్లకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముస్లిం సోదరులు ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్ రావు మాట్లాడుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదర సోదరీ మణులు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపడుతారని, చిన్నపిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి ఇఫ్తార్ విందుల వలన సోదర భావం పెంపొంది ఐకమత్యం ఏర్పడుతుందని అన్నారు. అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, వడుప్సా వరంగల్



జిల్లా అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, కోశాధికారి రామ్మూర్తి, సలహాదారు రవి, జాయింట్ సెక్రటరీ అశోక్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ నర్సయ్య, వరంగల్ జోన్ అధ్యక్షుడు కనకయ్య, ప్రధాన కార్యదర్శి విలియం, కోశాధికారి సుధీర్, ముఖ్య సలహాదారు సుధాకర్, ముస్లీం కరస్పాండెంట్లు నజీరుద్దీన్, ఉస్మాన్ అలీ, ఖలీల్, ఇనాయత్, సమీర్, గౌస్, ఖయ్యూం, ముంతాజ్, మన్నాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజు హోటల్‌ను ప్రారంభించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

**పాలకుర్తి, మార్చి 22. (జనంసాక్షి)** పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ పక్కన రాజ్ హోటల్ ను శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ వినియోగదారులకు రుచికరమైన వంటలను అందించాలని సూచించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మాచర్ల ఎల్లయ్య, మహేందర్ నాయక్, దొంతమల్ల గణేష్, లకావత్ సురేష్ నాయక్. వెంకట్ నాయక్, శత్రు నాయక్ పాల్గొన్నారు.



# ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయి

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 22 (జనం సాక్షి)** : ఎర్రజెండాతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో శనివారం సిపిఎం గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామ కమిటీ సభ్యుడు వంగపండ్ల సోమయ్య అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవే ర్చాలని, ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయా లని, లేనిపక్షంలో ప్రజలందరిని ఐక్యం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినతర్వాత కులం, మతోన్మాదం పేరుతో దేశంలోప్రజల మధ్యన అలజడు లు పెంచారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ మధ్యకాలం లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలం గా,పేదలకు మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నదని అన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 27 న మండల కేంద్రంలో ధర్నా ఉంటుందని అన్నారు. ఈ సమావేశం లో



మండలకార్యదర్శి మునిగల రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, నాయకులు కత్తుల రాజు, తోడంగల ఐలయ్య, పోలాస్ కిష్టయ్య, రామగోని సతీష్, దాసరి కొమురయ్య, లింగనబోయిన రాజు, నెలమంచ రామిరెడ్డి, దైద కుమార్ తదతరులు పాల్గొన్నారు.

# శిలాఫలకానికి పరిమితమైన అభివృద్ధి కార్యక్రమాలు

## అభివృద్ధికి ఆమడ దూరంలో శ్రీ వినాయక కాలనీ

**వరంగల్ ఎంజీఎం, మార్చి 22 (జనంసాక్షి):** 43 వ డివిజన్ లో శ్రీ వినాయక కాలనీలో రోడ్లు డ్రైన్లు లేక ఇబ్బందులు పడుతున్న కాలనీవాసులు. శ్రీ వినాయక కాలనీ ఏర్పడి దశాబ్ద కాలం దాటినప్పటికీ కూడా కనీస మౌలిక వసతులు లేకుండా ఇబ్బంది పడుతున్నారు. కాలనీ ఏర్పడిన సమయంలో నగరపాలక సంస్థ వారు ఈ కాలనీవాసుల నుండి అభివృద్ధి కనీస మౌలిక వసతులకు కూడా డబ్బులు వసూలు చేసి మరీ అనుమతులు ఇచ్చారు. అయినప్పటికీ కూడా దశాబ్ద కాలం గడిచినప్పటి కూడా ఇలాంటి మౌలిక సదుపాయాలు కలిగించడంలో వైఫల్యం చెందారు. ఈ విషయం పై ప్రస్తుతం ఎమ్మెల్యే అయినా కె ఆర్ నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా డిసెంబర్ 4 2024 అభివృద్ధి కార్యక్రమాలకు అంతర్గ రోడ్లు సీసీ డ్రైనేజీలు కోసం 45 లక్షల రూపాయల అభివృద్ధి శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కానీ నేటి వరకు ఈ పనులలో ఒక రాయి వేసిన పాపాన పోలేదు. ఈ విషయంపై స్థానిక కార్పొరేటర్ ఎమ్మెల్యే దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా ఎలాంటి స్పందించలేదు. 43వ డివిజన్ కు చెందిన మరో కాలనీలు అయినా టీచర్స్ కాలనీ, గణేష్ నగర్ లో ఆరు నెలల కిందనే శంకుస్థాపన చేసిన పనులు చేసిన పనులు పూర్తి కావస్తున్న. సంవత్సరాలు గడుస్తున్న శ్రీ వినాయక కాలనీ పనులు జరగకపోవడంతో రానున్న వర్షాకాలంలో తమ పరిస్థితి ఏందని చినుకు పడితే కాలనీ రోడ్లలు జలమయం డ్రైనేజీ లేక నీరు నిలవడం దుర్గంధంతో కాలనీ జీవనం సాగించాల్సి పరిస్థితి గుర్తుకొస్తేనే కాలనీవాసుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని ఆందోళనకు అవుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ నగర పాలక కమీషనర్ కలుగజేసుకొని తమ కాలనీల అందరిగా సిసి డ్రైనేజీలు రోడ్లు వెంటనే పనులు పూర్తి చేయాలని శ్రీ వినాయక కాలనీ అధ్యక్షుడు పొలుసాని సుభాష్ రావు కాలనీ తరఫున అధికారులు నాయకులు స్పందించాలి వేడుకుంటున్నారు.



# ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై సూరి

**మంగపేట మార్చి 22(జనంసాక్షి) :** ప్రజలు ఎవరైనా ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తిరునగిరి వెంకట రంగయ్య సూరి తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మొదలైన సందర్భంలో ఎవరైనా ఆన్లైన్ బెట్టింగ్ లకు, అలాగే ఇతరత్రా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను డౌన్లోడ్ చేసినట్టు వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా యువతే ఎక్కువ సంఖ్యలో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను వాడి వారి ప్రాణాల సైతం పోగొట్టుకున్న ఉదాంతాలను రోజువారిగా చాలా చూస్తూనే ఉన్నాం అని వారన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు పరిమితిని మించి డబ్బులను ఇవ్వకూడదని అలాగే పిల్లలు సెల్ ఫోన్లలో ఏం చేస్తున్నారు అనే విషయాన్ని ఎప్పటికప్పుడు గమనించాలని కోరారు. ఆన్లైన్ బెట్టింగుల వల్ల యువత మానసికంగా ఆర్థికంగా దెబ్బతింటున్నారని వారన్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా పిల్లలపై తల్లిదండ్రులు నిఘాను పెట్టాలని సూచించారు. ఎవరైనా తమతమ సెల్ ఫోన్ లలో ఆన్లైన్ బెట్టింగులకు సంబంధించిన యాప్ లను డౌన్లోడ్ చేసినట్టయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ ఆన్లైన్ బెట్టింగులను ప్రోత్సహించే వారిని గానీ వాడుతున్న వారి వివరాలను డయల్ 100 కు గానీ స్థానిక పోలీస్ స్టేషన్ గాని వెల్లడించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు.




# ప్రజా ప్రభుత్వ రైతు సంక్షేమ బడ్జెట్

## ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి



**పరకాల, మార్చి 22 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా 24, 439 కోట్ల రూపాయలను ,రైతు భరోసాకు 18000 కోట్లను , పశుసంవర్ధక శాఖకు 1674 కోట్లను కేటాయించి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి తోడ్పడిందని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. రైతులకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను కేటాయించటం పట్ల శనివారంరోజున పరకాల వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతన పాలకవర్గ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ల చిత్రపటాలకు పాలభిషేకం కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక బడ్జెట్లో కేటాయించడం ఎంతో సాహెూపేతమైన నిర్ణయమని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా పాలన ప్రభుత్వం నడుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ ( బుజ్జన్న) డైరెక్టర్లు బొమ్మ కంటి రుద్రమదేవి, నల్లెల్ల కుమారస్వామి, పెండెల కుమారస్వామి, దాసరి బిక్షపతి, బుడిమే రాజయ్య,శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, భోగం కమల, ఎండి రంజాన్ ,స్వామి రావు, పరకల , నడికూడ, శాయంపేట రైతులు పాల్గొన్నారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు

**నల్లబెల్లి, మార్చ్ 22 (జనం సాక్షి):** మండలంలోని నారక్కపేట గ్రామ ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ నీళు వృధాగా పోతున్న పట్టించుకునే నాథుడు కరువయ్యారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పైపుల లీకేజీతో గత 15 రోజులుగా ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ నీళ్లు పోతుండడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ నీటిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కానీ ఇలాంటి లీకేజీలతో ప్రజలకు అందవలసిన తాగు తాగునీరు రోడ్డు పాలు కావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

